PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 20-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 258 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# అమెరికా

## మినహాయింపులు లేకున్నా..

. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు




2లో

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



2లో

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల



మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్-1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్-1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు.

2లో..

# కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

## ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

### హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి





కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

2లో..

## అన్ని రాష్ట్రాల హైకోర్టులకు

# సీజేఐ సూచనలు



దిల్లీ: అన్ని రాష్ట్రాల హైకోర్టు సీజేలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచనలు చేశారు. కేసుల విచారణలో సుప్రీంకోర్టు అనుసరిస్తున్న విధానాన్ని పాటించాలని సూచించారు. సోమ, శుక్ర వారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేయాలన్నారు. ఇవాళ సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్‌లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగింది. కేసు విచారణ వర్చువల్‌గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. హైకోర్టుల్లోనూ ఇలాగే జరిగేలా చూడాలని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సీజేఐ.. గత శుక్రవారమే హైకోర్టుల సీజేలకు సూచనలు చేశామన్నారు.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్




- భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని గ్లోబల్ భాగస్వామిగా తీర్చిదిద్దుతాం: నారా లోకేశ్
- దిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సులో ప్రసంగం
- భారత్-అమెరికా భాగస్వామ్యంలో తదుపరి కీలక రంగం న్యూక్లియర్ ఎనర్జీ అని వ్యాఖ్య
- ఏపీకి బలమైన పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, పవర్ ఇన్‌ఫ్రా ఉన్నాయని వెల్లడి
- విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం
- 6 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని వెల్లడింపు
- క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

దిల్లీ: భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. దిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ , యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సుకు లోకేశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందన్నారు. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని తాను బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం



విశాఖపట్నం: గిరిజనుల సంరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి బాధితులకు అండగా.. విశాఖ కేజీహెచ్‌లో సెంటర్ ఆఫ్ కాంపిటెంట్ హిమోగ్లోబినోపతీస్ సెంటర్‌ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు.

2లో

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి



2లో

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత



2లో

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు
- విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన




మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు.

2లో

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు



2లో

# సంపాదకీయం

## కథగా కల్పనగా.. చరిత్ర!

చారిత్రక నవలా రచన కేవలం వాస్తవాలు, గణాంకాలతో మాత్రమే రూపొందదు. "నాకు చారిత్రక కల్పన అంటే ఇష్టం, ఎందుకంటే అందులో ఒక అక్షరసత్యం ఉంటుంది. ఒక భావోద్వేగ సత్యం ఉంటుంది. రచయిత కల్పనలో సృష్టించడానికి ప్రయత్నించేది ఆ భావోద్వేగ సత్యాన్నే" అని జువెల్ పార్కర్ రోడ్స్ అంటారు.

సరిగ్గా రాయబడని చారిత్రక కాల్పనిక నవల (హిస్టారికల్ ఫిక్షన్) పాఠకుడిని గత కాలానికి తీసుకు వెళ్లడంలో విఫలమవుతుంది. పాత్రలకు జీవం పోయడంలో విఫలమవుతుంది. అది పాఠకుడిని ఏడ్పించడంలో, నవ్వించడంలో, బాధపడేలా చేయడంలో, సానుభూతి చూపించేలా చేయడంలో, ద్వేషించేలా చేయడంలో విఫలమవుతుంది. అందులోని పాత్రలు నిజం కానంత మంచివిగా లేదా చెడ్డవిగా అనిపిస్తాయి. అందులో కాలవిరుద్ధమైన అంశాలు ఉంటాయి. మూస ధోరణులు ఉంటాయి. దాని రచనా శైలి పాఠకుడి దృష్టిని కథనం నుంచి మళ్లిస్తుంది. వీటన్నిటికీ కారణం ఆ రచయిత రచనా సమయంలో ఎదురయ్యే క్లిష్ట సమస్యలను, సవాళ్ళను అధిగమించలేక పోవడమే!

చారిత్రక నవల రాయడంలో రచయిత ఎదుర్కొనే ప్రధాన సమస్య పరిశోధనలో కూరుకుపోవడం. ఉదాహరణకు-- 1565లో విజయనగర సామ్రాజ్యంలో మహర్నవమి దిబ్బదగ్గర జరిగే దసరా ఉత్సవాలలో అమ్మబడిన ఒక ఇడ్లీ ఖచ్చితమైన ధర ఎంత? అనే దానిపై నెలల తరబడి పరిశోధన చేసి, చివరికి ఒక్క అధ్యాయం కూడా రాయలేమని గ్రహించడం చాలా సులభం. ఇక్కడ సమస్య ఏమిటంటే, సమాచార సేకరణ ఎప్పుడు ఆపాలో తెలియకపోవడం. ఆనాటి ప్రపంచం సజీవంగా ఉన్నట్లు అనిపించడానికి మనకు తగినంత వివరాలు అవసరమే, కానీ మనం ఒక నవలా రచయితకు బదులుగా ఒక విద్యావేత్తగా మారిపోయేంత ఎక్కువగా ఆ వివరాలు ఉండకూడదు. సమాచారాన్ని కుప్పగా పోయడాన్ని (ఙబఎజూఙఅస్త్ర శీట ఙఅటశీతీఎఫ్ఙశీఅ) నివారించడమే అసలైన సవాలు. రాజకీయాలు, సంస్కృతి, దుస్తులు, భాష, దైనందిన జీవితం వంటి విషయాల గురించి కచ్చితమైన పరిశోధన అవసరం. కానీ అంతిమంగా పాఠకులకు కావలసింది ఒక కథే గానీ, పాఠ్య పుస్తకం కాదు. వాస్తవాలను కథనంలో సహజంగా అల్లడమే ఇక్కడ అసలు పని.

చారిత్రక నవలలు రాయడంలో ఎదురయ్యే మరో సమస్య కాలదోషాలను నివారించడం. అప్పటికి ఇంకా ఉనికిలోలేని పదాలను, జాతీయాలను ఉపయోగించడం. మనం ఆధునిక భాషలో రాస్తే అది అప్రామాణికంగా అనిపించవచ్చు. పాతకాలపు భాషను ఉపయోగిస్తే అది చదవడానికి కష్టంగా అనిపించవచ్చు. కష్టంగా లేకుండా, చారిత్రకం అనిపించే సహజమైన భాషా ధోరణిని సాధించడం అనుకున్నంత సులభం కాదు. మాట్లాడే విధానంలో ఒక "మధ్యేమార్గాన్ని" కనుగొనడం చాలా కష్టం. గ్రాంథిక తెలుగు లేదా ప్రాచీన మాండలికాలను ఖచ్చితంగా అనుకరించడానికి ప్రయత్నిస్తే, ఆ పుస్తకం చదవడానికి వీలు లేకుండా పోతుంది. మరీ ఆధునికంగా ఉంటే చారిత్రక నేపథ్యం కలిగించాల్సిన మాయ తొలగిపోతుంది. విజయవంతమైన చారిత్రక కల్పన సాధారణంగా ఆ కాలపు భాష తాలూకు శైలీకృత రూపాన్ని ఉపయోగిస్తుంది.

## కేరళ సీఎంగా సతీశన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు భాజపాపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. వ్యక్తిని, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "బండి సంజయ్, భాజపాపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. రూ.కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రమంతా పోస్టర్లు వేయించారు. బండి సంజయ్ తప్పు చేయలేదు. ఆయన కుటుంబ సభ్యులు తప్పు చేస్తే.. న్యాయపరంగా చర్యలుంటాయి. సంజయ్‌ను లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ హయాంలో మహిళలపై 67 శాతం క్రైమ్ రేటు పెరిగింది. జూబ్లీహిల్స్ బాలిక కేసులో కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా?మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్తే.. రాజీనామా చేశారా? ఓ మహిళా సర్పంచి తనను బీఆర్ఎస్ ఎమ్మెల్యే లైంగికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తే పార్టీ పరంగా ఏం చర్యలు తీసుకున్నారు? కేటీఆర్‌కు నైతిక విలువలు లేవు. మీ ఇంటి ఆడబిడ్డ తప్పు చేస్తే ఎందుకు రాజీనామా చేయలేదు? ప్రజా సమస్యలపై పోరాటం చేయడం చేతగాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలి. కాళేశ్వరం, ఈ-కారు రేస్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదు" అని రామచందర్‌రావు అన్నారు.

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

మొదటిపేజీ తరువాయి

భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశు సంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి

వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్

## అమెరికా మినహాయింపులు లేకున్నా.

మొదటిపేజీ తరువాయి

దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగానే ముడి చమురు దిగుమతులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా, లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై తాజాగా స్పందించింది.

"రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలను సడలించినప్పుడూ మాస్కో నుంచి చమురు దిగమతి చేసుకున్నాం. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా.. లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడదు" అని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సోమవారం వెల్లడించారు. అలాగే, దేశంలో ముడిచమురు కొరత లేదని ఆమె స్పష్టం చేశారు.

ఇరాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగిన వేళ.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరపాలని గతంలో వెల్లడించింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో.. దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. మే నెలలో ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ సగటున రోజుకు 23 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకున్నట్లు కెప్లెర్ డేటా పేర్కొంది.

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా ఏపీకి ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఏపీలో సువిశాలమైన తీరప్రాంతం, శక్తిమంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని.. ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు.

వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని.. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయని వివరించారు. డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునికీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల

మొదటిపేజీ తరువాయి

ఫేజ్-2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. ఏది పడితే అది మాట్లాడేస్తే ప్రజలు నమ్మరు. వైకాపా హయాంలో ఆర్టీసీని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచింది. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది" అని కొనకళ్ల నారాయణ వివరించారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ మిషన్ 2047లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3.77 కోట్ల వ్యయంతో వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

తిరుమల: ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబుకు శక్తి ఇవ్వాలని ప్రార్థించినట్లు చెప్పారు. "రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడుతున్న మోదీ, పవన్‌కు కృతజ్ఞతలు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది" అని అనిత తెలిపారు.



అనంతరం తిరుపతిలోని సబ్ జైలును ఆమె పరిశీలించారు. గంజాయి సరఫరా, వాడకాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వీటి వెనుక ఎవరున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కారాగారంలో వసతులు, ఖైదీల భద్రతపై ఆరా తీశారు. నూతన జిల్లా జైలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపట్టామని, ఖైదీల్లో పరివర్తన కోసం సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించారు.

# ధాన్యం తరలింపు.. అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలి

- ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సరిపడా సమకూర్చాలి
- ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి
- కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

మేకార్తి దినపత్రిక మే -19 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు.. రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం



ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# వన్ టౌన్ సిఐ కి చిరు సత్కారం



మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి సార్ ని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ చెందిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు అసోసియేషన్ సభ్యుల పక్షాన గౌరవంగా కలిసి జ్ఞాపిక తో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సమయంలో సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసమని అదేవిధంగా యువత తప్పుదారు పట్టకుండా, విద్యా మరియు క్రీడారంగంలో మెరుగైన ప్రదర్శన కనబరిచి కన్న తల్లిదండ్రులను మరియు దేశం కు మంచి పేరు తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బాలరాజ్, రమేష్, శ్రీను, నరేష్, నాగేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సుందరయ్య స్ఫూర్తితో యువత ఉద్యమించాలి.

- సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో.

మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిపిఎం చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ సుందరయ్య అనగానే గుర్తుకు వచ్చేది వర్గపోరాటాలను ప్రజా జీవితం మొత్తం కార్మికులు వ్యవసాయ కార్మికుల సంఘం నిర్మాణంతో మొదలైందని, రైతాంగ పోరాటంతో పెనవేసుకుందని పటిష్టమైన విప్లవాత్మక నిర్మాణం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. సుందర రామ్ రెడ్డి గా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకొని



తనకున్నటువంటి వందల ఎకరాలు కార్మికుల కుటుంబాలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందని కమ్యూనిస్టు క్రమశిక్షణకు ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.. ఆనాడు పార్లమెంటుకు వెళ్లే సందర్భంలో పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన గొప్పగణత సుందరయ్య ని కొనియాడారు. తను పాఠశాల జీవితంలో ఉండే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో దూకిన సుందరయ్యను తుది శ్వాస వరకు కార్మిక వర్గం దృక్పదమే ముందుకు నడిపిందని అదే ఆయన ప్రత్యేకత అని అంతేకాకుండా మూడ విశ్వాసాలకు తావు లేకుండా కులమత బంధనాలు తెంచుకున్నారని తాను తన భార్య ప్రజల కోసమే పని చేయాలని నిర్ణయించుకున్నారని పార్టీ నాయకత్వం ముందు ప్రకటించి కలిసి జీవించాలని చివరి వరకు అలాగే ఉన్నారని కొనియాడారు. నేడు ఆయన స్ఫూర్తితో యువత విద్యార్థులు కలిసికట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలపై నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కో ఆప్షన్ ఇబ్రహీం,సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ముస్తాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, రాళ్ల బండి భాస్కర్,ఆముదాల రంజిత్ రెడ్డి, బొంగోని భాస్కర్, ఇప్పకాయల రాములు, తుపతి రాజు, తుమ్మలపల్లి అనిల్, బావల్లపల్లి రమ, నూర్ బి, బుట్టి మల్లయ్య, కనకయ్య, కాటంరాములు, చందు, అనిల్ కుమార్, నంగి మైసయ్య,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



మేకార్తి దినపత్రిక మే 19 ప్రతినిధి

హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం--2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ట దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు హాసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నిరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నే నాగేష్, భరత్ తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.

# సోమవారం భక్తుల రద్దీతో కళకళలాడిన శ్రీ భీమేశ్వర ఆలయం బద్ది పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక బోనాలు

వేములవాడ, మే 19, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి టెంపుల్ లో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది. తెలంగాణ నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం వేములవాడలోని శ్రీ బడ్డీ పోచమ్మ అమ్మవారి టెంపుల్ వద్ద భక్తులు బోనాలు, కల్లు--బెల్లం, శాఖ పట్నాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, శాంతి కలగాలని ప్రార్థించారు.“కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న” అనే విశ్వాసంతో భక్తులు తరతరాలుగా వేములవాడకు వచ్చి మొక్కులు చెల్లిస్తున్నారు. కాలేశ్వరం, సమ్మక్క--సారలమ్మ జాతర, తిరుమల తిరుపతి, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు కూడా సమర్పిస్తున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆలయ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.శ్రీ బద్ది పోచమ్మ



అమ్మవారి ప్రాధాన్యత వేములవాడలో భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారు గ్రామదేవతగా భక్తులచే పూజలందుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయని, దుష్టశక్తులు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ముఖ్యంగా ఆషాఢ మాసంలో బోనాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తారు. కల్లు--బెల్లం సమర్పించడం అమ్మవారికి ప్రీతికరమైన మొక్కుగా భావిస్తారు. గ్రామ ప్రజల రక్షకదేవతగా అమ్మవారు ప్రసిద్ధి చెందారు.

# సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని మార్చాలని చార్వక వృద్ధులు రిలే నిరాహార దీక్షలు

మేకార్తి దినపత్రిక, మే 19 చందుర్తి మండల రిపోర్టర్.



ఈ సందర్భంగా డప్పుల అశోక్ మాట్లాడుతూ చార్వక ఆశ్రమ స్థలంలో సబ్ స్టేషన్ వేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం అని చార్వాక వృద్ధాశ్రమానికి ఎదురుగా సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల వృద్ధులకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు అభివృద్ధికి తాము అడ్డు కాదని గ్రామపంచాయతీ తీర్మానం చేసే స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలన్నారు మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు వృద్ధుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని గుర్తు చేశారు 20వేల మంది వృద్ధుల ఆత్మగౌరవానికి ప్రతీక చార్వక ఫౌండేషన్ అన్నారు వృద్ధుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించవద్దని ప్రభుత్వాన్ని కోరారు వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ నిర్మాణాన్ని మార్చాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు వుచ్చిడి రాజిరెడ్డి కరీంనగర్ జిల్లా కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు ఇందూరి రాములు , కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇందూరి హనుమాన్లు కాటిపల్లి రాజిరెడ్డి ఎండి హై ఎండి హైదర్ ఎన్నం లింగయ్య ఎర్ర ఆశన్న కొట్టే లింగన్న దయ్యాల కమలాకర్, మారుపాక శ్రీనివాస్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా.

మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ కార్య కర్త యాట ఆగయ్య కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. యాట ఆగయ్య తన భార్య జగతమ్మతో కలిసి బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో జగతమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. ఆగయ్య గాయ పడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం వెంటనే చుంచనకోట గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భం గా ఆగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు.



# కొత్తపల్లి విద్యార్థినిల నృత్య ప్రదర్శనను అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- జిల్లా కలెక్టర్ గరీమఅగర్వాల్**

మేకార్తి దినపత్రిక మే 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం తెలంగాణ గవర్నమెంట్ నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్లా జిల్లా స్థాయి కార్యక్రమం నిన్న ( ఆదివారం రోజు) రాజన్న సిరిసిల్లా జిల్లా లోని గీత నగర్ స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దీనిలో జిల్లాలోని వివిధ పాఠశాలల పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థినిలు ఆదివాసి తెగల సంస్కృతిని గుర్తుచేసేలా అద్భుతమైన డాన్స్ ప్రదర్శన కనబరచి జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు డాన్స్ కొరియోగ్రాఫర్ భాను తెలియజేయడం జరిగింది. ఈ డాన్స్ ప్రదర్శన జిల్లా అధికారికి మరియు అక్కడ ఉన్న సెలెక్టర్లకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఈరోజు జరిగిన ముగింపు సమావేశానికి తప్పకుండా రాగలరని జడ్పి హెచ్ ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులుకి చెప్పడం జరిగింది. ఈరోజు జరిగిన ముగింపు కార్యక్రమం లో మరొకసారి అద్భుతమైన డాన్స్ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి చేతుల మీదుగా బహుమతి తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు కావలసినటువంటి వసతులను సమకూర్చి ఎటువంటి ఆటంకం రాకుండా దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది. విద్యార్థులతోపాటు కార్యక్రమానికి వచ్చి వారికి ఎంకరేజ్మెంట్ చేయడం జరిగింది. డాన్స్ కాంపిటీషన్స్ లో పాల్గొన్నటువంటి విద్యార్థులు పి. భావన, టి. మనస్విని, ఎస్. అక్షయ, ఎం. భువనశ్రీ,ఎన్.తేజశ్రీ, డి.శివ, లాలిత్య, ఎన్.శ్రావణి, ఏ రాజేశ్వరి, సిహెచ్ నిహారిక, పి స్వాతి, పి సుప్రియ, డి అస్మిత విద్యార్థులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం.



మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

బక్రీద్ పండుగను పురస్కరించుకొని మద్దూరు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బి రమేష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేర్యాల, ఏండి ఆసిఫ్ ఎస్ఐ మద్దూరు పిఎస్, వివిధ మత పెద్దలు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.సమావేశంలో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించబడింది. పండుగ వేళల్లో పరస్పర గౌరవం, సామరస్యాన్ని కాపాడాలని, ఎలాంటి అపోహలు, వదంతులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని పోలీస్ అధికారులు కోరారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రజల సహకారంతో పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# పింఛన్ చేయూత అనర్హుల ఏరువేత

**- సజీవ నిర్ధారణ సర్వే**

మేకార్తి దినపత్రిక మే 19 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పింఛన్ అనర్హుల ఏరివేత సజీవ నిర్ధారణ సర్వే గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో లబ్ధిదారుల లో లబ్ధిదారుల ఎఫ్ ఆర్ ఎస్. యాప్ లో ముఖము కళ్లను స్కాన్ చేయనున్నారు ఆధార్ డేటా బేస్ తో వివరాలు మ్యాచ్ అవుతున్నాయా లేదా పరిశీలిస్తారు ఒకవేళ లబ్ధిదారు చనిపోతే ఆ వివరాలు నమోదు చేస్తారు. చేయూత పతకం కింద లబ్ధిదారులు చనిపోయిన వారి పేరట బ్యాంక్ ఖాతాలో జమయ్య పింఛన్ డబ్బులకు కుటుంబీకులు తీసుకుంటున్నారు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం అలంటి వారి పేర్లను జాబితా నుంచి తొలగించనున్నది ఇందుకోసం లబ్ధిదారులకు సజీవ నిర్ధారణ (లైఫ్ అథెంటిఫికేషన్) సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది ఇదివరకే గ్రామాలలో గత ఏడాది జులై నుంచి లబ్ధిదారుల ముఖచిత్రాల గుర్తింపు సాంకేతిక( ఎఫ్ ఆర్ ఎస్ ) ఆధారంగా పింఛన్ డబ్బులు చెల్లిస్తున్నారు దీనితో లబ్ధిదారులు బతికి ఉంటే పింఛన్ పొంది అవకాశం ఉంటుంది కానీ లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాలోనే డబ్బులు జమవుతున్నాయి తజాగా నిర్వహించిన సర్వేలో లబ్ధిదారులు ఎంతమంది బతికున్నారు చనిపోయిన వారి పేరట ఎవరెవరు పింఛన్ పొందుతున్నారని వివరాలు బయటపడనున్నాయి ఇతర రాష్ట్రాలకు వలస



వెళ్లి అక్కడ స్థిరపడితే స్థానికంగా విచారణ చేసుకుంటారు కొందరు అర్హులై ఉన్న అందుబాటులో లేకపోతే వారికి సమాచారం అందించి మూడు నెలలలో (ఎఫ్ ఆర్ ఎస్ )చేసుకోవాలని సూచిస్తున్నారు లేకపోతే లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తారు

# డబుల్ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది

**- వామ్మో రోడ్డుపై ప్రయాణమా**
**- రహదారులు ఛిద్రం ప్రయాణం ప్రమాదం**
**- నరకానికి దారి గన్నేరువరం గుండ్లపల్లి**
**- బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ పాలెపు అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**

మేకార్తి దినపత్రిక (మే 19) గన్నేరువరం మండల ప్రతినిధి



గుండ్లపల్లి నుండి జంగా పెల్లి గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని బిఆర్ఎస్ సోషల్ మీడియా గన్నేరువరం మండల ఇంచార్జ్ పాలెపు అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ యువసేన కార్యాలయంలో మాట్లాడుతూ గుండ్లపల్లి నుండి జంగాపెల్లి మాదాపూర్ గన్నేరువరం పొత్తూరు వరకు వెళ్లే రోడ్డు కంకర వేసి వదిలేయడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనాల దుమ్ముకు నిత్యం ఏదో చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. గుండ్లపల్లె నుండి గన్నేరువరం మండల కేంద్రానికి తదితర గ్రామాల ప్రజలు వ్యాపారులు ఉద్యోగులు వందలాది మంది వస్తుంటారు. రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ రోడ్డుపై వెళ్లాలంటే అమ్మో ఈ రోడ్డుపై ప్రయాణమా అంటూ భయపడుతున్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి నడిచేందుకు వీల్లేకుండా మారింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

# అల్పాహారం పంపిణీ చేసిన సర్పంచ్ శైలజ శివశంకర్.



మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

వీరన్నపేట గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు సర్పంచ్ శైలజ శివశంకర్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎండ తీవ్రతలో గ్రామ అభివృద్ధి పనుల్లో శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైందని తెలిపారు. కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం గతంలో కూడా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎండ వేడిమి కారణంగా వడదెబ్బ తగలకుండా కార్మికులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తున్న ప్రభుత్వం

**- ఆశా వర్కర్ల సమస్యలపై కేటీఆర్ గారు స్పందించాలి.**
**- ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18000 /- రూ!! ఇప్పించే విధంగా కృషి చేయాలి.**
**- సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్.**

మేకార్తి దినపత్రిక మే 19 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఈరోజు ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆశ వర్కర్లకు ప్రభుత్వమిచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు అందించాలని ఇతర డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ గారి క్యాంప్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలని సంరక్షించడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ఆరోగ్య తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తూ అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.ఆశా వర్కర్లకు ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు అందించాలని , ఉద్యోగ భద్రత , ఆరోగ్య భద్రత కల్పించి పని బారం తగ్గించాలని మరియు ఇతర డిమాండ్స్ పరిష్కరించే విధంగా స్థానిక ఎమ్మెల్యే , బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని , సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఆశ వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ , నిర్మల , లావణ్య , సునంద , రేణుక , లక్ష్మి , రజిత , వాణి , స్వప్న , పద్మ , లలిత , జ్యోతి , రజిని , సుజాత , మమత , రమాదేవి , నీరజ , మానస , బాలలక్ష్మి , గౌతమి , మానస తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణపై వడగాలుల ముప్పు

**- జగిత్యాలతో పాటు 6 జిల్లాలకు హెచ్చరిక.**

ఉత్తర తెలంగాణ జిల్లాలపై వడగాలుల ముప్పు పొంచి ఉందని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ) హెచ్చరించింది. రాబోయే 24 గంటల్లో ఆదిలాబాద్, జగిత్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు.చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తలకు గుడ్డ లేదా టోపీ ధరించి బయటకు వెళ్లాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# శ్రీ పుచ్చ పుల్లయ్య సుందరయ్య వర్ధంతి వేడుకలు



మేకార్తి దినపత్రిక మే 19 ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముస్తాబాద్ మండల సిపిఎం కన్వీనర్ గీసబిక్షపతి మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య అంటే తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,పుచ్చలపల్లి సుందరయ్య, అంటేనే రాజకీయానికి వన్నె తీసుకొచ్చినటువంటి మహనీయుడు అన్నారు. తన మూడుసార్లు అసెంబ్లీ మెట్లు ఎక్కి తన భూములను పేద ప్రజల కోసం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అసెంబ్లీలోనే తన ఎన్నో రాజకీయ అనుభవం ఉన్న మహనీయుడ అన్నారు. సైకిల్ పై అసెంబ్లీకి వెళ్లి రాజకీయ చరిత్రనే మార్చినటువంటి మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అంటేనే ఒక చరిత్ర తన చేసిన త్యాగాలకు గుర్తింపుగా ఈరోజు తనకు నివాళులర్పిస్తూ జోహార్ పిచ్చలపల్లి సుందరయ్య జోహార్ అని నివాళు లర్పించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో పల్లె బాబు,జిల్లా లక్ష్మణ్,బాలెళ్ళు, లక్ష్మి రంజాన్,రాజయ్య, బిక్షపతి, మల్లేశం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ పుచ్చ పుల్లయ్య సుందరయ్య వర్ధంతి వేడుకలు





మేకార్తి దినపత్రిక మే 19 ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముస్తాబాద్ మండల సిపిఎం కన్వీనర్ గీసబిక్షపతి మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య అంటే తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,పుచ్చలపల్లి సుందరయ్య, అంటేనే రాజకీయానికి వన్నె తీసుకొచ్చినటువంటి మహనీయుడు అన్నారు. తన మూడుసార్లు అసెంబ్లీ మెట్లు ఎక్కి తన భూములను పేద ప్రజల కోసం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అసెంబ్లీలోనే తన ఎన్నో రాజకీయ అనుభవం ఉన్న మహనీయుడ అన్నారు. సైకిల్ పై అసెంబ్లీకి వెళ్లి రాజకీయ చరిత్రనే మార్చినటువంటి మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అంటేనే ఒక చరిత్ర తన చేసిన త్యాగాలకు గుర్తింపుగా ఈరోజు తనకు నివాళులర్పిస్తూ జోహార్ పిచ్చలపల్లి సుందరయ్య జోహార్ అని నివాళు లర్పించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో పల్లె బాబు,జిల్లా లక్ష్మణ్,బాలెళ్ళు, లక్ష్మి రంజాన్,రాజయ్య, బిక్షపతి, మల్లేశం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ సంచలన ప్రకటన

ఇరాన్‌పై దాడులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ట్రంప్ ప్రకటన
యూఏఈ, సౌదీ, ఖతార్ పాలకుల విజ్ఞప్తి మేరకేనని ట్రంప్ వెల్లడి
ప్రస్తుతం ఇరాన్‌తో సీరియస్‌గా చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నట్లు ట్రూత్‌లో ట్రంప్ పోస్టు
ఇరాన్‌తో శాంతి ఒప్పందం యూఎస్, పశ్చిమాసియాకు అమోదయోగ్యం
మిత్రదేశాల నేతలపై గౌరవంతో ఇరాన్‌పై దాడులు వాయిదా–ట్రంప్

# ముస్త్యాలలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం.

**–గ్రామస్తులంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలి.**
**–ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి .**
**–భక్తులతో కిటకిటలాడిన ముస్త్యాల గ్రామం.**
**–ఘనంగా స్వాగతం పలికిన నిర్వాహకులు..**

మేకార్తి దినపత్రిక మే 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ జాతర, అమ్మవారి



కళ్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకకు జనగామ నియోజ కవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహ కులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మ వారిని దర్శించుకుని, అర్చకుల వేదమంత్రాల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి: ఎమ్మెల్యే పల్లా.ముస్త్యాల గ్రామ ప్రజలపై రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏం .బాల నరసయ్య, మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.నైరుతి రుతుపవనాలపై కీలక అప్డేట్.ఈ జిల్లాల్లో వర్షాలు భారీగా ఈదురుగాలులు

**– తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్**
**– నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు**
**– ఈరోజు, రేపు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు**
**– ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మూడ్రోజులు వడగాలులు**

మేకార్తి దినపత్రిక మే 19 ప్రతినిధి

తెలంగాణలో ఎండలు తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పలు జిల్లాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎండ తీవ్రతతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నా ఎండల వేడిమి నుంచి ఉపశమనం లభిచండం లేదు. ఇలాంటి సమయంలో వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని, త్వరలోనే తెలంగాణలోకి రుతుపవనాలు ఎంట్రీ ఇవ్వబోతున్నాయని తెలిపింది.వాతావరణశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. రుతుపవనాలు ఇప్పటికే బంగాళాఖాతం వైపు వేగంగా విస్తరిస్తున్నాయి. రుతుపవనాల కదలికల ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు పడే సమయంలో గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రుతుపవనాలు వేగంగా కదులుతుండటంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 26 నాటికి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉండగా.. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. దీంతో వచ్చే వారం రోజులపాటు రాష్ట్రంలోని అత్యధిక జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో భారీగా ఈదురుగాలులు వీస్తాయని, అప్రమత్తంగా



ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, వారంరోజుల తరువాత పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ఎండల తీవ్రత తగ్గుముఖం పడుతుందని తెలిపింది. ప్రస్తుతం రెండు మూడు రోజులపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు పడుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద, భారీ హోర్డింగ్‌ల వద్ద ఉండొద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. అయితే, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మాత్రం మూడు రోజుల పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# వృద్ధుల ఆశ్రమ భూమిని కాపాడాలి

**– లింగంపేటలో వృద్ధుల రిలే నిరాహార దీక్షలు**
**– సబ్‌స్టేషన్ పేరుతో స్థలాన్ని లాక్కునే కుట్ర : చార్వాక ట్రస్ట్ ఆగ్రహం**

మేకార్తి దినపత్రిక మే 19 వేములవాడ

వేములవాడ : చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో వృద్ధుల ఆశ్రమం కోసం కేటాయించిన భూమిని సబ్‌స్టేషన్ పేరుతో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడంపై చార్వాక ట్రస్ట్ సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి అధికారులు వృద్ధుల ఆశ్రమాన్ని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ



మంగళవారం వృద్ధులు రిలే నిరాహార దీక్షకు దిగారు. 2014లో అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారని, అక్కడ ఆశ్రమ భవనం కూడా నిర్మించబడిందని ట్రస్ట్ సభ్యులు గుర్తు చేశారు. గ్రామంలో ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, కావాలనే కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ సేవా స్థలాన్ని ఖాళీ చేయించాలని చూస్తున్నారని ఆరోపించారు. మండుటెండలో దీక్షకు కూర్చున్న వృద్ధులు తమ చివరి ఆశ్రయాన్ని లాక్కుంటే ఎక్కడికి వెళ్లాలని కన్నీటి పర్యంతమయ్యారు.చర్యలు తీసుకోవాలని డిమాండ్ ప్రజా సేవ కోసం ఇచ్చిన భూమిని రాజకీయాల కోసం లాక్కోవాలని చూస్తే సహించేది లేదని ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని వృద్ధుల ఆశ్రమ భూమిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తున్న అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# నీటి సమస్య పరిష్కారానికి వెళ్లిన ట్యాంకర్‌కు అడ్డంకి...

మేకార్తి దినపత్రిక మే 19 ముస్తాబాద్

పట్టణంలోని ఎనిమిదో వార్డులో బోరు చెడిపోవడంతో తాగునీటి సమస్య తలెత్తింది.ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అధికారులు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేపట్టారు.అయితే సోమశేఖర పిల్ల హాస్పిటల్ సమీపంలో కొంతమంది మోరిని ఆక్రమించడంతో ట్యాంకర్ మోర్లోకి జారి ఇరుక్కుపోయింది.దీంతో కొంతసేపు అక్కడ రవాణాకు అంతరాయం ఏర్పడింది.మోరులపై అక్రమ కబ్జాలు,సరైన నిర్వహణ లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.వెంటనే మోరులను శుభ్రపరచి ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com